నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం జనవరి 09, 2024 www.navatelangana.com

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-తాడ్వాయి
విద్యుత్తు షాక్‌తో రైతు మృతిచెందిన ఘటన చందపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఏస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడ్వాయి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన అల్లూరి నర్సారెడ్డి (39) తన గ్రామ సమీపంలో గల అల్లూరి ప్రకాష్ రెడ్డి భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట వేశాడు. రోజులాగే ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తన మొక్కజొన్న చేనుకు నీళ్లు పెట్టడానికై వెళ్ళగా ప్రమాదవశాత్తు వైరు కాలుకి తగిలి, చుట్టుపక్కల కూడా పూర్తిగా నీటితో తడిగా ఉండటం వలన విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మరణించినాడు. మృతుని భర్త మౌనిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

పోచారంలో నర్సరీ పరిశీలన



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీని సోమవారం రోజు జడ్పిటిసి మనోహర్ రెడ్డి, మాల్ తుమ్మెద సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మొ క్కలు పెంచడానికి నర్సరీ ఏర్పాటు చేసినట్లు తెలి పారు. నర్సరీలో కొత్తగా 6 వేల మొక్కలు పెంచేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఇదివరకే నర్సరీలో 3వేల మొక్కలు ఉన్నట్లు మొత్తం నర్సరీలో 9వేల మొక్కలు పెంచుతున్నట్లు వారు పేర్కొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

బకాయి బిల్లులు చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్
మధ్యాహ్న భోజన కార్మికుల ఆరు నెలల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యల పైన కలెక్టరెట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ 6 నెలల నుండి బకాయి బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నా అధికారులు మాత్రం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వేధిస్తున్నారని అన్నారు. మార్కెట్‌లో కూరగాయలు పప్పు దినుసుల ధరలు నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా.. ప్రభుత్వం మాత్రం ధర పెంచడం లేదని అన్నారు. కోడిగుడ్డు ధర 7 రూపాయలు మార్కెట్లో ఉండగా ప్రభుత్వం మాత్రమే ఐదు రూపాయలు చెల్లింస్తుండటంతో మిగతా డబ్బుల భారం కార్మికుల మీద పడుతుందని వాపోయారు. ఇవన్నీ తెలిసి కూడా పాలకులు స్పందించడం లేదని, ఏజెన్సీ కార్మికులను వేధిస్తున్నారని అన్నారు. అంతేగాక వంట పాత్రలు చిల్లులు పడి మాడిపోతుందని, ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు 15 రూపాయల స్లాబ్ రేట్లు చెల్లించాలని వంట పాత్రలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లలకు కోడి గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఏ నెల బిల్లులు ఆ నెలలోనే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం వంట నిలిపివేసి ఉద్యమాలు చేపడతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చామంతి లక్ష్మి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, మండల నాయకులు శిరీష, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల నిలువుదోపిడీ



- కమీషన్ ఏజెంట్లదే హవా
- సీసీఐ సమయపాలన లేకపోవడంతో
- బీట్‌కు రాకంటే ముందే పత్తి వాహనాలు ఖాళీ
- క్వింటాకు 300-400 నష్టపోతున్న రైతులు
- సీసీఐ అధికారులు పట్టరు..
- మార్కెట్ కమిటీ అధికారుల నిఘా కరువు

నవతెలంగాణ-మద్నూర్
ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర, కర్నాటక మూడు రాష్ట్రాల్లో తెల్ల బంగారం పత్తి కొనుగోళ్లకు కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ మార్కెట్ యార్డు ప్రఖ్యాత గాంచింది. ఇక్కడి మార్కెట్‌లో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి బీట్‌లు జరుగుతుంటాయి. అయితే ఇక్కడ కమీషన్ ఏజెంట్‌లు రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. పత్తి బీట్‌ల కంటే ముందే వాహనాలు ఖాళీ అవుతున్నాయి. సీసీఐ నిర్ణయించిన ధరకంటే మూడు నుంచి నాలుగు వందలు తక్కువ చెల్లిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. దీంతో పాటు హమాలీ పేరుతో మరింత దోచుకుంటున్నారు. ఇప్పటి వరకు ప్రయివేటు వ్యాపారులు 80 క్వింటాళ్ల మేర పత్తి కొనుగోలు చేపట్టగా.. సీసీఐ కేవలం 30 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తుందని రైతులు వాపోతున్నారు.

మద్నూర్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లలో రైతులకు భారీగా మోసాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో మద్దతు ధర కంటే ప్రైవేట్ ధర క్వింటాలుకు 300 రూపాయలు తక్కువగా కొనుగోలు జరుగుతున్నాయి. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 7020 రూపాయలు ఉండగా ప్రవేట్ పత్తి ధర క్వింటాలుకు 6600 నుండి 6,725 పలుకుతుంది. దీనిని బట్టి చూస్తే ప్రతి క్వింటాలుకు పత్తి రైతు 300 రూపాయలు ధరల్లో మోసపోతుంటే ఇక అడత్ హమాలి పేరుతో మరో 100 నుండి 150 రూపాయలు మోసపోవాల్సి వస్తుంది. దీనికి కారణం మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో గల కమిషన్ ఏజెంట్లే.

కమీషన్ ఏజెంట్ల అక్రమాలు

పత్తి కొనుగోలు ప్రతిరోజు ఉదయం మార్కెట్ పరిధిలో బీట్లు జరగవలసి ఉండగా బీట్ల కంటే ముందుగానే కమీషన్ ఏజెంట్లు పత్తి వాహనాలకు రోడ్లపైనే వ్యాపారాలు నిర్వహిస్తూ పత్తి మిల్లుల కరిదారులతో కుమ్మక్కై ఖరీదారులతో ధరల్లో క్వింటాలుకు 50 రూపాయలు వంద రూపాయలు తేడా ఉంచుతున్నట్టు తెలుస్తోంది. వీటితోపాటు హడత్ హామాలిలో అధిక ధరలు మార్కెట్ తక్ పట్టీలు ఇవ్వకుండా చిత్తు కాగితాల పైన పత్తి వ్యాపారాలు కొనసాగుతున్నాయి. పత్తి కొనుగోళ్లపై సోమవారం నవతెలంగాణ పరిశీలన జరపగా అనేక అక్రమాలు వెలుగుజూశాయి. పత్తి బీట్ల కంటే ముందుగానే కమిషన్ ఏజెంట్లు రోడ్లపైనే వ్యాపారాలు జరుపుతూ పత్తి మిల్లుల ఖరీదారులతో కుమ్మక్కై ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి పత్తి మిల్లులో భారీ మొత్తంలో పత్తి వాహనాలు ఖాళీ అయ్యే దృశ్యాలు కనిపించాయి. ఇక సిసిఐ కొనుగోలు జరుగుతున్నప్పటికీ నామమాత్రంగానే అధికారులు కొనుగోలు చేపడుతున్నారు. వాటిలో కూడా కమీషన్ ఏజెంట్లదే హావా కొనసాగుతున్నట్లు సమాచారం.

ఇప్పటివరకు మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ప్రైవేటు కొనుగోలు దాదాపు 80 వేల క్వింటాళ్లు కొనుగోలు జరిగినట్లు అధికారుల అంచనాలు చూపిస్తున్నాయి. కాగా సీసీఐ కొనుగోలు దాదాపు 30 వేల క్వింటాళ్లు మాత్రమే జరిగినట్లు తెలుస్తోంది. కమీషన్ ఏజెంటు లేనిదే పత్తి అమ్మకాలు జరగడం లేదనే ఆరోపణలు వెళ్లువెత్తుతున్నాయి.

నోటీసులు జారీ చేస్తాం
మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్

తెల్ల బంగారం వ్యాపారంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రఖ్యాతగాంచిన మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో జరిగే పత్తి రైతు మోసాలపై నవతెలంగాణ మార్కెట్ కమిటీ కార్యదర్శి విట్టల్‌ను వివరణ కోరగా.. ఆయన స్పందించారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వెంటనే పత్తి ఖరీదారులకు, కమీషన్ ఏజెంట్లకు నోటీసులు జారీ చేస్తాం.



మార్కెట్ కమిటీ కార్యాలయం



అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

కమనీయం.. మల్లిఖార్జున కల్యాణోత్సవం

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డిలోని దేవునిపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా, శోభయమానంగా దేవునిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవునిపల్లి గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మర్కంటి స్వామి, ద్యావరి నవీన్ మాట్లాడుతూ ఉదయం అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించామని, ప్రతి సంవత్సరం ఎంతో గొప్పగా కన్నుల పండుగ గా శ్రీ మల్లికార్జున స్వామి జాతర దేవునిపల్లి లో నిర్వహిస్తామని, చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం భక్తులు వస్తారని తెలిపారు.

మంగళవారం మల్లన్న స్వామికి గ్రామ ప్రజలు బోనాలు తీయడం, ఒడి బియ్యం పోయడం, ఎడ్ల బండ్ల ప్రదర్శన చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఉరుదొండ వనితా రవి, కాసర్ల గోదావరి స్వామి,పోలీసు కృష్ణాజిరావు, విడిసి ప్రతినిధులు బోజన్నగారి రాజు పాటిల్, గూడెల్లి గంగారాం,వంగ రాహుల్,మీసాల శంకర్, నాగల్ల స్వామి,ప్రభాకర్ రావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పం దించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాట ిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి డిఆర్డిఓ సాయన్న తో కలిసి 46 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, జిల్లా పంచాయతీ, పోలీస్ శాఖకు సంబం ధించి 39 దరఖాస్తులు రాగా గిరిజన సంక్షేమం, ఉపాధి శాఖకు సంబంధించి రెండు వినతుల చొప్పు న, భూమి కొలతలు, ఆబ్కారీ, మహిళా శిశు సంక్షేమా నికి సంబంధించి ఒక్కో వినతి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. ఈ సంద ర్భంగా అట్టి ఫిర్యాదులను సం బంధిత శాఖాధికారులకు ఎండార్స్ చేస్తూ ఆర్జీలను పెండింగ్ పెట్టకుండా వాటిని పరిశీలించి త్వరితగతి న సమస్య లు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించా రు. మండల స్థాయిలో వచ్చే సమస్యలను సంబంధి త తహసీల్దార్లు, మండల పరిషద్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాపాల న ద్వారా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత కాలవ్యవ వధిలోగా కంప్యూటర్లో నమోదు చేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

తనయుడి కోసం తండ్రి ప్రయత్నం

- భాస్కర్‌రెడ్డికి జహీరాబాద్ సీటు కోరుతున్న పోచారం

నవతెలంగాణ-వర్ని
లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీలు అభ్యర్థుల వేటలో పడ్డాయి. అయితే బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి తన కొడుకు పోచారం భాస్కర్‌రెడ్డిని బరిలో దించేందుకు మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. హైదరాబాద్‌లో నిర్వహించిన పార్లమెంటరీ సమావేశం అనంతరం తన అంతరంగం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

జహీరాబాద్ నుంచి బరిలో నిలుస్తారా..?

డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డికి రాజకీయ మనుగడ ఉండాలంటే తప్పకుండ ఎంపీగా పోటీ చేయవలసిన అవసరం ఉంది. అందుకు జహిరాబాద్ ఎంపీ గా అవకాశం ఉండగా, అందుకు పన్నాగాలు కూడా కొనసాగుతున్నాయాని సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేస్తూ వైరల్ పోస్టు సేర్ చేస్తున్నారు అయన అభిమానులు. ఇది నిజం అయితే మరో సారి పోచారం కుటుంబానికి రాజకీయ చరిత్ర మిగులుతుందని ఆరోపణలు.

కేసీఆర్‌తో చర్చలు..?

జహీరాబాద్ ఎంపీగా పోటీ చేసేందుకు తన కొడుకుకు అవకాశం ఇవ్వాలని పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌తో చర్చించినట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంచి మెజారిటీతో అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందగా.. భాస్కర్‌రెడ్డికి టికెట్ కేటాయించి ఎంపీ సీటు గెలిచి తీసుకొస్తానని తెలిపినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియాలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు.. పోచారం భాస్కర్‌రెడ్డికి టికెట్ కేటాయించాలని కోరుతూ మెసెజ్‌లు పెడుతున్నారు. మరికొద్ది రోజుల్లో సీటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



పత్తిమిల్లులకు నోటీసులు

- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్
- కార్మికుల సమస్యలపై వార్త ప్రచురితమైన నేపథ్యంలో..
- 22న హాజరు కావాలని ఆదేశం

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో పత్తి మిల్లులో పనిచేస్తున్న కార్మికుల హక్కులు కాలరాస్తున్న పత్తి మిల్లర్లు అనే శీర్షికతో నవతెలంగాణ ప్రచురించిన కథనానికి కార్మికశాఖ అధికారులు స్పందించారు. ఈ నెల 22న హాజరు కావాలని మిల్లర్లకు నోటీసులు జారీ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. మద్నూర్‌లో ఉన్న పత్తి మిల్లుల్లో కార్మికులకు కూలీ రేట్‌లు పెంచడం లేదని, లేబర్ చట్టాలు అమలు కావడం లేదని, పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించడం లేదని కార్మిక సంఘాల నాయకుల వాయిస్‌తో వార్తను ప్రచురించింది. దీంతో ఏఐటీయూ నాయకులు అవార్వార్ నాగేశ్, పైడాకులవార్ నాగనాథ్ ఈనెల 5న బాన్సువాడలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు నవతెలంగాణ పేపర్ కట్టింగ్ చూపి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని విన్నవించారు. దీంతో స్పందించిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కామారెడ్డి జిల్లా అధికారి ఈనెల 22న జిల్లా కార్యాలయానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ చేస్తూ పత్తిమిల్లర్లకు నోటీసులు జారీ చేశారు. నవతెలంగాణలో ప్రచురితమైన వార్తకు లేబర్ కమిషనర్ స్పందించడం పట్ల సోమవారం పత్తి మిల్లుల కార్మిక సంఘం నాయకులు లేబర్ కమిషనర్ జారీచేసిన ఉత్తర్వుల కాపీతో న్యాయం చేకూరే విధంగా ఉందని నవతెలంగాణ దినపత్రికకు మద్నూర్ మండల కార్మిక సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు కాలంగా పత్తి మిల్లుల కార్మికులకు ఎలాంటి కూలీలు పెంచడం లేదని తెలపడంతో నవతెలంగాణలో వచ్చిన వార్త కటింగ్‌తో అధికారులు స్పందించినట్టు తెలిపారు.



నోటీసు అందజేత

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పిట్లం
కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ మేరకు సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని, 317 జీవో వలన సర్వీస్ నష్టపోయిన టీచర్లకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ కోరారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవన ఆవరణలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2024 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి దేవి సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ప్రభుత్వ శాఖలలో కీలకమైన గౌరవప్రదమైనదని పేర్కొన్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యము కల్పించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమ నారాయణ, సీమ భాస్కర్, గిరిజ, స్రవంతి, సే వంతా బాయి, కమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వరి సాగు.. కనువిందు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వరి నాట్లు ఊపందుకున్నాయి. గత నెలలో నెమ్మదిగా సాగిన నాట్లు ఈ నెల నుంచి వేగం పుంజుకుంది. ఎక్కడ చూసినా పొలంలో దమ్ముకొట్టి నాట్లు వేస్తున్న దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతంలో వరి నాట్లు పూర్తయిన పొలాలు కనువిందు చేస్తుండగా.. నవతెలంగాణ క్లిక్‌మనిపించింది.

వికసిత్ సంకల్ప యాత్ర


నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండా గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచ్ భీమ్ రావు అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ న్యూఢిల్లీ అధికారి అశ్విని శ్రీ వాస్తవ్ హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కులాయి ద్వారా నీళ్లు ,అందరికీ పక్క ఇల్లు, మహిళల కోసం పొగలేని వంటిల్లు, ఉజ్వల యోజన కింద గ్యాస్ సిలిండర్ల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా లీడ్ బ్యాంకు మేనేజర్ భార్గవ్ సుధీర్ మాట్లాడుతూ ఉచితంగా జన్‌ధన్ బ్యాంక్ ఖాతాలు తీసుకున్న వారు రూ.50 వేలవరకు లావాదేవీలు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ ప్రభాకర్ చారి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

రైలులో చిన్నారిని వదిలేసిన వ్యక్తులు

- జిల్లా బాల రక్షాబంధన్ కార్యాలయానికి తరలింపు
- జిల్లా సంక్షేమ శాఖ అధికారి బావయ్య



నవతెలంగాణ-కామారెడ్డి
ఈనెల 4వ తేదీన కామారెడ్డి రైల్వే ఫ్లాట్‌ఫాం 1పై ఉదయం 6.30 గంటల సమ యంలో అకోలా ఎక్స్‌ప్రెస్ రైల్లో గుర్తుతె లియని మహిళ ఆ రైలు బోగిలోని టాయిలె ట్ వద్ద ఒక సంవత్సరం వయస్సు గల పపాను వదిలివేసి వెళ్లినట్టు రైల్వే అధికారులు గుర్తించి జిల్లా బాల రక్ష భవన్‌కు తరలించారు. ఆ పాప సంబంధీకులు జిల్లా బాల రక్ష భవన్‌ను సంప్రదించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి బావయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి రైల్వే స్టేషన్ ఏఎస్ఐ సుధాకర్ సోమవారం ఉదయం 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి రైలులో పాప ఉందని సమాచారం అందించారని, దీంతో ఆ పాపను పిల్లల సంరక్షణ అధికారి తీసుకువెళ్లి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయంలో ఉంచారని, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివేకానంద కాలనీ డీలక్స్ రోడ్ గల జిల్లా బాలల సంరక్షణ విభాగం కార్యాలయానికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఆ పాపకు సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే పూర్తి ఆధారాలతో ఆ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సిద్దులగుట్టపై సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సిద్దులగుట్టపై ఉన్న రామాలయం, దత్తాత్రేయ, దుర్గామాత, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, ఏకశిలాస్తంభం వద్దగల హనుమాన్ మందిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రాధాకిషన్ రైస్‌మిల్ ముక్క సూరజ్, రాధాకిషన్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుమన్, అయ్యప్ప శ్రీనివాస్, పీసీ గంగారెడ్డి, బొబిడే గంగాకిషన్, నక్కల లక్ష్మణ్, మల్లయ్య, చిన్నారెడ్డి, మీనా, చందు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడికి సైకిల్ అందజేత



వికలాంగులకు సైకిల్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

నందిపేట్ మండలంలోని కంఠం గ్రామానికి చెందిన జంగం సిద్దయ్య ఇటీవల ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి గ్రామ పర్యటనలో సైకిల్ ఇవ్వాలని కోరగా వెంటనే ఫౌండేషన్ సభ్యులకు ఆదేశాలు ఇవ్వగా సోమవారం సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం ఫౌండేషన్ పార్టీలకు అతీతంగా ముందుంటామని అన్నారు. కార్యక్రమంలో చిన్నా, భుమేష్, సంతోష్‌రెడ్డి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ప్రజావాణికి 63 ఫిర్యాదులు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కథల పోటీలలో విజయ్ విద్యార్థి



హారికను అభినందిస్తున్న అమృత లత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాలసాహిత్య పురస్కారానికి బడిపిల్లల రచనల్ని ప్రోత్సహించడానికి, భాషాసాహిత్యం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంచడానికి, పాఠ్యాంశంలో ఉన్న స్వీయరచన సామర్థ్యాన్ని పెంపొందించడానికి గానూ మాచిరాజు బాల సాహిత్య కథల పురస్కారానికి విజయ్ హైస్కూల్లో 8వ తరగతి చదివే ఎస్.హారిక రాసిన 'స్నేహితురాలి త్యాగం' అనే కథ జాతీయస్థాయి కథల పోటీలకు ఎంపికైనట్లు సంస్థ వ్యవస్థాపకులు, చందమామ కథకులు రిటైర్డ్ బ్యాంక్ ఆఫీసర్ మాచిరాజు కామేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత ఎస్. హారికను అభినందించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ ఆంద్రయ్య, కాంప్లెక్స్ హెచ్.ఎం.కృష్ణచారి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఆంద్రయ్య, కాంప్లెక్స్ హెచ్.ఎం.కృష్ణచారి చేతుల మీదుగా 2024 పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ ఆంధ్రయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్టీయూ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్షులు శేర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణప్రసాద్, పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశెంధర్, నవీన్‌రెడ్డి, గటాడి భాస్కర్, తడపాకల్ హెచ్.ఎం.అబ్దుల్ జావీద్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, మండల మహిళ ఉపాధ్యక్షురాలు అర్పిత, ఉపాధ్యాయులు పవన్, సురేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చీరలే.. పంటకు రక్షణ..




పంటకు రక్షణగా చీరలు కట్టిన దృశ్యం

నవతెలంగాణ-బాల్కొండ

పంటల రక్షణ కోసం రైతులు నానాయాతన పడుతున్నారు. ముఖ్యంగా అడవి పందుల భారీ నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు వివిధ రకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. మొక్కజొన్న పంటకు అడవి పందుల తాకిడి ఎక్కువైంది. వాటి నుంచి రక్షణ కొరకు రాత్రిళ్ల పంటలను మెరిసే వైర్లు, చీరలను పంటకు చుట్టూరా కట్టి మొక్కజొన్న పంటను కాపాడుకుంటున్నారు. బాల్కొండ మండల పరిధిలోని చిట్టాపూర్ శివారు ప్రాంతంలో జంగం అనిత అనే మహిళా రైతు చీరలను కట్టి మొక్కను రక్షించుకుంటున్నారు. వానకాలంలో మక్క పంటను అడవి పందులు ధ్వంసం చేసి 40 వేల రూపాయలు ఆర్థిక నష్టం కలిగించడంతో ఈ మహిళా రైతు ముందు జాగ్రత్తగా చీరలను కట్టి మక్కను రక్షిస్తున్న తీరు చూపరులను ఆకట్టుకుంటుంది. ఆమె చిరు ప్రయత్నం రైతులకు ఆదర్శంగా నిలుస్తుంది.

పిఆర్‌టియు క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-ధర్పల్లి

పిఆర్‌టియు 2024 క్యాలెండర్‌ను ఎంపిడిఓ కొండా లక్ష్మణ్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఆర్‌టియు సంఘం చేపడుతున్న సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు వెంకట్ రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, ప్రసన్న కుమార్, వినోద్‌కుమార్, సత్యనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, సుజాత, స్నేహలత , గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీసీ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ డిమాండ్ చేశారు. ప్రజావాణిలో జ్యోతిబాపూలే బీసీ బాయ్స్ హాస్టల్‌లోని సమస్యలపై నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నవతె ప్రతాప్ మాట్లాడుతూ.. ధర్మారంలో గల జ్యోతిబాపూలే హాస్టల్లో కూరగాయల టెండర్‌దారుడు విద్యార్థులకు 60 కిలోలు అవసరం ఉంటే 35 కిలోలు 30 కిలోలు ఈ విధంగా కూరగాయలు అందించడం వల్ల పిల్లలకు పౌష్టికాహారం అందడం లేదని, అదేవిధంగా కుకింగ్ మాస్టర్ లేకుండా హెల్పర్లతోని వంట చేయడం వల్ల రుచికర భోజనం అందలేకపోతుందని వివరించారు. కావున వీరిద్దరిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వారిద్దరికి టెండరు క్యాన్సిల్ చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరుమట్టి రాజు, నాయకులు పరమేష్, నాగరాజు, సోను తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలి



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైస్‌మిల్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయం ముందురైస్ మిల్ ఆపరేటర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న ఆపరేటర్లు, హెల్పర్లతో కాలూర్ రోడ్‌లోని ఏఐటీయూసీ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. రైస్‌మిల్ ఇండస్ట్రీలో గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్మికుల వేతనాలు పెంచాల్సి ఉందని, కానీ గత వేతన ఒప్పందం కాల పరిమితి అక్టోబర్ 31తో ముగిసిన నవంబర్ 1 నుంచి నూతన వేతనాలు అమల్లోకి రావాల్సి ఉన్న యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల నేటికీ పెంచకపోవడంతో ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల వేతనాలు పెంచడంతోపాటు అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ కార్మికులకే మొదటి ప్రాధాన్యతగా ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించాలని, ఇతర రాష్ట్రాల కార్మికులకు కూడా కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు వెళతామని తెలియజేశారు. సంబంధించిన మెమోరండాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.నర్సింగరావు, యూనియన్ జిల్లా కార్యదర్శి బి.అనిల్, నాయకులు జాఫర్, రమేష్, బసప్ప, లాయక్, ప్రసాద్, తిరుపతిరెడ్డి, గంగాధర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన 2024 నూతన సంవత్సర డైరీని, క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సోమవారం ప్రజావాణిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్టిన తేదీ రికార్డులో లేని ఫ్యామిలీ పెన్షనర్లు అదనపు పెన్షన్‌ను పొందేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ సమాచారాన్ని ట్రెజరీ అధికారులు తెప్పించుకొని ఆ ప్రాతిపదికన 70 సంవత్సరాలు దాటిన వారికి క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ (అదనపు పెన్షన్) చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు చిత్రమిశ్రా, యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మకరంద్, జిల్లా అధికారులు రసూల్ బీ, జయప్రద, సంఘం నాయకులు రామ్మోహన్‌రావు, మదన్మోహన్, నారాయణ, ప్రసాద్‌రావు, భోజారావు, వీరయ్య, గంగాధర్, రాధాకిషన్, లింగయ్య, లక్ష్మీనారాయణ, ప్రసాద్, అందె సాయిలు, బాబాగౌడ్, మేరీజార్జి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్లను పెంచాలి



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆధార్ సెంటర్లను పెంచడంతోపాటు, గతంలో ఆధార్ అనుసంధానం కొరకు అవకాశం ఇచ్చిన మీసేవ కేంద్రాలకు ఆధార్ అప్డేట్‌ను ఇస్తేనే ప్రజల ఇబ్బందులు తగ్గుతాయని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని కె.రాజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు, రేషన్ బియ్యానికి, బ్యాంకులలో ఖచ్చితంగా కేవైసీ చేయించాలని నిర్ణయించిన తర్వాత ఆధార్ సెంటర్లలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, జిల్లాలో ఆధార్ సెంటర్‌లు తక్కువగా ఉండడం వల్ల ఆధార్ సెంటర్ల సిబ్బంది ప్రజలకు కేవలం రోజుకు 50 మందికి మాత్రమే టోకెన్లు ఇవ్వడంతో వరుసగా రోజుల తరబడి ఆధార్ అనుసంధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. జిల్లాలలో మరింత ఆధార్ కేంద్రాలను పెంచి ప్రజల ఇక్కట్లు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ప్రతి పథకానికి పెద్దలకు, విద్యార్థులకు ఆధార్ అనుసంధానంతో పాటు గతంలో ఆధార్‌లో దొర్లిన చిన్నతప్పులను సవరించడం కోసం రోజుల తరబడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే ఆధార్ సెంటర్‌ను పెంచాల్సిందిగా సిపిఐ జిల్లా కౌన్సిల్‌గా రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 300 ఆధార్ సెంటర్ ఉంటే అన్ని జిల్లాలలో కేవలం 150 ఆధార్ సెంటర్లు మాత్రమే ఉండటంతో ఆధార్ కార్డుల జారీ, సవరణలకు ఆలస్యమవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం మీసేవ నిర్వాహకులకు ఆధార్ అనుసంధానం అవకాశం ఇస్తేనే త్వరితగతన పూర్తవుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, ఏ.రాజేశ్వర్, పి.రంజిత్, బొంబాయి గంగారం, రామ్‌దాస్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య



మృతి చెందిన షేక్ నాజర్ వలీ

నవతెలంగాణ-వర్ని

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని ఎస్ఎన్‌పురం కోటయ్య క్యాంప్‌లో చోటుచేసుకుంది. వర్ని ఎస్ఐ కృష్ణ కుమార్ వివరాల ప్రకారం.. కోటయ్యక్యాంప్‌నకు చెందిన షేక్ నాజర్ వలీ (36) కూలీ పనిచేస్తూ జీవిస్తున్నాడు. రోజంతా పనిచేసి వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. దీంతో భార్యభర్తల మధ్య తరచూ గొడవలు చోటుచేసుకునేవి. అయితే నాజర్‌కు తన భార్య పిల్లలతో కలిసి దూరంగా ఉంటోంది. దీంతో మనస్థాపం చెందిన నాజర్ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తమ్ముడు షేక్ బాజీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జిగా ధన్‌పాల్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదధికా రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారు. లోక్‌సభ ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడి అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పార్టీ ఇచ్చిన బాధ్యతలను తూచా తప్పకుండా పనిచేసి కరీంనగర్ పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని అన్నారు. కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ రాబోతుందని అన్నారు. ప్రజలంతా బీజేపీ వైపు ఉన్నారని తెలిపారు.

హెల్త్ సెంటర్‌లో డాక్టర్లను, నర్సులను నియమించండి

- ఎస్ఎఫ్ఐ



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హెల్త్ సెంటర్‌లో డాక్టర్లను, నర్సులను నియమించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. హెల్త్ సెంటర్లో డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు లేక విద్యార్థులకు అవస్థలు ఎదురవుతున్నా యూనివర్సిటీ యంత్రాంగం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. హెల్త్ సెంటర్‌లో గతంలో కనీసం స్ట్రీట్ లైట్లు లేకపోవడం దారుణమని, హెల్త్‌సెంటర్‌లో విద్యార్థులకు అవసరమైన టాబ్లెట్లు కూడా దొరకకపోవడం యూనివర్సిటీ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే ఎంబీబీఎస్ డాక్టర్‌లను నియమించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలో 1200 వందల మంది విద్యార్థులు ఉన్న చోట విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యతను కల్పించే బాధ్యత తెలంగాణ యూనివర్సిటీ అధికార యంత్రాంగంపై ఉందని, లేకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు పవన్, సతీష్, సాగర్, దినేష్, ఛిత్రు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ మృతి పట్ల సంతాపం



కమిషనర్ మృతి పట్ల సంతాపం తెలుపుతున్న అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శివశంకర్ మృతి చెందడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. 2021 ఫిబ్రవరిలో నిజామాబాద్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన లేబర్ డిప్యూటీ కమిషనర్ రవిశంకర్, క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతూ ఈ నెల 06న మృతి చెందారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శివశంకర్ చిత్రపటానికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, కార్మిక శాఖ అధికారి యోహాన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శివశంకర్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

ఘనంగా 'సాయి చప్పన్ బోగ్'



నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని మర్రిచెట్టు దేవస్థానం వద్ద 'సాయి పారాయణం' గత నాలుగు రోజుల నుంచి భక్తుల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 108 రకాల నైవేద్యాలతో భక్తులు స్వామివారికి నైవేద్యాలను సమర్పించారు. 'సాయి పారాయణం'లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల సాయి సేవా సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ తర్వాతనే

ఉద్యోగ నియమకాలు చేపట్టాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన బీసీలకు ఇచ్చిన హామీని 27శాతం నుంచి 42 శాతానికి రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఉద్యోగ నియమకాల ప్రక్రియలు వెలువడించి ప్రకటనలు చేయాలని భారతీయ ఛత్రపతి పూలే జాగృతి అధ్యక్షుడు చాదర్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీలోని గ్రంథాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఉద్యోగ నియమకాల ప్రక్రియ వెలువడించి ప్రకటనలు చేయాలని, సాంకేతిక న్యాయపరమైన చిక్కులు లేకుండా సంపూర్ణం చేయాలని అన్నారు. లేకుంటే పెద్దఎత్తున తెలంగాణ యూనివర్సిటీ లైబ్రరీ యూనివర్సిటీలలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి 2లక్షల ఉద్యోగాలను నెలలో భర్తీచేస్తామని ప్రకటించడం శుభపరిమాణమని తెలిపారు. దీని గురించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబు, ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ దృష్టికి తీసుకెళ్తామని వివరించారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని సురేఖను సోమవారం ఎంపీపీ రాజదాసు జెడ్పిటిసి మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ లో పాల్గొనడానికి ఎంపికయినట్టు తెలిపారు. జాతీయస్థాయిలో విద్యార్థి ఎంపిక కావడంతో సోమవారం విద్యార్థిని సన్మానించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

బోరు తవ్వకం ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని సూరాయపల్లి స్కూల్ తండాలో సోమవారం జెడ్పీ నిధులతో బోర్ తవ్వకం పనులు ప్రారంభించినట్టు లింగంపేట్ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి తెలిపారు. సూర్యాపల్లి స్కూల్ తండాలో ప్రజల నీటి దాహం తీర్చడానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాలతో పనులు ప్రారంభించినట్టు తెలిపారు. తండాలో నెలకొన్న ప్రధాన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యమని గిరిజనులకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మోతె సర్పంచ్ రాంరెడ్డి, సురాయపల్లి సర్పంచ్ రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనారిటీ రాఫియోద్దీన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ మైనార్టీ ఉపాధ్యక్షులు పాషా, గ్రామ నాయకులు ఉప సర్పంచ్ కవిత తదితరులు పాల్గొన్నారు.


బోరు పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

నిర్దిష్ట గడువులోపు
సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

- అధికారులకు మంత్రి ఆదేశం
- ప్రజాపాలన దరఖాస్తులు సకాలంలో అప్‌లోడ్ చేయాలి : సీఎస్ ఆదేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

నిర్దిష్ట గడువులోపు సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ ప్రగతిపై సమీక్ష జరిపారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు..


కామారెడ్డిలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్నివేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్లోనే ఉండిపోయిందని అన్నారు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైస్ మిల్లుల వారీగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా కృషి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహిస్తే తప్ప నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా బియ్యం నిల్వలను చేరవేయడం సాధ్యం కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లులను అధికారులు నిరంతరం సందర్శిస్తూ, పూర్తి స్థాయిలో మిల్లింగ్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టించినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, అదేవిధంగా పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

అభయహస్తం దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి : సీ.ఎస్‌లి

కాగా, ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారీగా నమోదు తీరును పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలను గుర్తిస్తే వాటిని పరిష్కరించాలని హితవు పలికారు.

ఈ విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 4,76,321 దరఖాస్తులు వచ్చాయని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. వాటిలో ఇప్పటికే 1,49,953 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్టు తెలిపారు. ప్రతిరోజూ కనీసం 60 వేళా దరఖాస్తులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెల 17వ తేదీ లోపు ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తామని అన్నారు. కాగా, ప్రజా పాలన కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి ప్రశంసించారని సీ.ఎస్ తెలుపుతూ, కలెక్టర్లను అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, డీఎస్ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, డీపీఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు, లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులను అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మల్లికార్జున బాబు, డిఎం సివిల్ సప్లై అభిషేక్ సింగ్, డి ఎల్ పి ఓ సాయి బాబా పాల్గొన్నారు.

బొమ్మ గోందేశ్వర విగ్రహ ప్రతిష్టాపన


విగ్రహం ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న కులస్తులు

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండల కేంద్రంలోని కురుమ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో వారు ఆరాధ్యదైవంగా భావంచి బొమ్మ గోందేశ్వర విగ్రహ ప్రతిష్టాపన సోమవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్మ, ముదిరాజ్ సంఘం వారు పెద్దఎత్తున పాల్గొన్నారు. జుక్కల్ మండల సహకార సొసైటీ చైర్మన్ నాగలగిద్దే శివానంద్ కళశ పూజచేసి విగ్రహప్రతిష్టాన గద్దెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొంపెలి రాములు, విండోచైర్మేన్, విండో డైరెక్టర్లు, కుర్మ సంఘం, ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మేన్ సాయాగౌడ్, నీలుపటేల్, గ్రామ యూత్ అధ్యక్షుడు రాజుపటేల్, తాటీ భూమన్న తదితులు పాల్గొన్నారు.

బస్టాండ్ ప్రహరీ నిర్మాణానికి కొలతలు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం వద్ద నూతనంగా ప్రహరీ నిర్మాణానికి కొలతల సేకరణను సోమవారం జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ఆర్టీసీ డిఎం ఇందిరా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతు లలో భాగంగా రూ.29 లక్షలతో పనులు చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగా హాస్పిటల్ ముందు నుండి 40 ఫీట్లతో దారి ఉండాలని గ్రామపంచాయతీ, పాలక వర్గం, గ్రామ పెద్దలు తీర్మానం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తు ల పనులను నాణ్యతతో చేపట్టాలనీ ఆర్టీసీ డియం ఇందిరా, ప్రజా ప్రతినిధిలు కాంట్రాక్టరుకు సూచించారు. ఈ కార్యక్రమం లో సి డి సి చైర్మన్ ఐరేణి నరసయ్య, సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, పున్న లక్ష్మణ్, అబ్రబోయిన రాజేందర్ షమ్మీ, ఎండపల్లి చిలుకయ్య, పంచాయతీ కార్యదర్శి సౌజన్య,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ తహసిల్దార్‌గా విధుల్లో చేరిన లక్ష్మన్‌ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మనోహర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య, సొసైటీ డైరెక్టర్ వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

అయోధ్య అక్షింతల వితరణ

నవతెలంగాణ-కామారెడ్డి/పిట్లం

47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచ్ చౌరాస్తాలో గల రాం మందిర్ ఆలయంలో అయోధ్య శ్రీ బాల రాముడు పాద స్పర్శత అక్షింతలను పూజలు నిర్వహించిన అనంతరం పూలతో అలంకరించిన పళ్ళకి లో బాజా బయంత్రి మేళా తాళాలతో కాలాని వాసులు మహిళలు, యువకులు భక్తి శ్రద్ధలతో రామ కీర్తనలు పాడుతూ ఉదయం 9 గంటలకు అక్షింతల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. 47వ వార్డు లోని భారత్ రోడ్, స్టేషన్ రోడ్, అంజగౌడ్ గల్లి, పోలిస్ స్టేషన్ వెనుక గల్లి, కమ్మరి గల్లి, గడి రోడ్, కాకర్ల, కుంబాల గల్లి, బట్టు గల్లి, అర్కల గల్లి, ఈశ్వర్ దాస్ హాస్పిటల్ ఏరియా, పోలిస్ క్వార్టర్స్, ఓరియంటల్ స్కూల్ పక్క గల్లి, పటేల్ గల్లి, బేకిరి గల్లి, ఆయిల్ మిల్ రోడ్, చింతల గల్లి, పిట్ల గల్లి, వడ్ల గల్లిల మార్గం గుండా ఇంటింటికీ అక్షింతల వితరణ పంపిణీ చేశారు.

ఇంటింటికి రామ నామం

పిట్లం : అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవ సందర్భంగా మండలంలోని ఇంటింటికి రామనామం జపిస్తున్నట్టు బిజెపి పార్టీ నాయకులు అశోక్ రాజ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 న భవ్యమైన రామ మందిరం నిర్మాణ ప్రారంభోత్సవం నేపథ్యంలో మండలంలోని ఇంటింటికి , ప్రతి షాప్‌కి జై శ్రీరామ్ నామం పెంటింగ్ వేయిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-సదాశివనగర్

బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గోర్‌సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేగావత్ దేవి సింగ్ రాథోడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి జయంతి ఫిబ్రవరి 15ను ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని లేకుంటే బంజారాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

పెద్దవాగులోకి దూకి వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని కోర్పుల్ గ్రామానికి చెందిన వివాహిత పెద్దవాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ ప్రభాకర్ సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామానికి చెందిన కళ్ళు సుప్రజ (22)కు భర్తతో ఆరు నెలల క్రితం విడాకులు కావడంతో పుట్టింటి వద్దనే ఉంటుంది. ఆమె కొన్ని రోజులుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతోంది. ఆమె తల్లిదండ్రులు ఆదివారం బంధువుల ఇంటికి విందుకు వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న సుప్రజ గ్రామ సమీపంలోని వ్యవసాయం పంట పొలం వద్దకు వెళ్లింది. తల్లిదండ్రులు రాత్రి ఇంటికి తిరిగి రావడంతో కూతురు కనిపించకపోవడంతో చుట్టుపక్కల బంధుమిత్రుల వద్ద ఆచూకీ కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. తండ్రి బాలరాజు తల్లి లక్ష్మీ సోమవారం ఉదయం బోరుబావి సమీపంలోని పెద్దవాగులో పరిశీలించగా పెద్ద వాగులో మృతదేహం కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రజాపాలనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రజాపాలనలో అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణకు సహకరించిన వారికి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, పోసానిపేట సర్పంచ్ గి రెడ్డి మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవలో అధికారుల సహకారంతోనే, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరుతాయని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వ భాగస్వామ్యంలో భాగంగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

ప్రపంచానికి కొత్తరూపమిద్దాం

- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రపంచానికి కొత్త రూపం ఇద్దాం అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో ని తాజ్ కృష్ణ హెూటల్ నందు సోమవారం జరుగుతున్న ప్రపంచానికి కొత్త రూపం ఇద్దాం అనే కార్యక్రమంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాల్గొన్నారు.

బోర్డే లేని కాలనీ..

- సంవత్సరాలు గడుస్తున్నా వసతులను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం
- వెంచర్ యాజమాన్యం తీరుపై వినియోగదారుల ఆగ్రహం
- త్వరలో కలెక్టర్‌ను కలవనున్నట్టు వెల్లడి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని ఎస్‌పిఆర్ స్కూల్ వెంచర్‌లో ఉన్న కాలనీ ఇది. ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్యం కొన్ని సంవత్సరాల క్రితం ఈ వెంచర్‌ను ఏర్పాటు చేశారు. దీనికి స్వప్నలోక్ కాలనీ అని పేరు కూడా పెట్టారు. సుమారు 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఈ కాలనీకి ఒక్క బోర్డు కూడా ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ఈ స్వప్నలోక్ కాలనీలో నివసించే వారంతా 90 శాతానికి పైగా ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పోలీసులే. కానీ ప్లాట్లు కొనేముందు ఎస్పిఆర్ స్కూల్ యాజమాన్యం వీరికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ ఏర్పడి ఇన్ని సంవత్సరాలు పూర్తయినా ఇప్పటివరకు ఎస్‌పిఆర్ యజమాన్యం కాలనీవాసులకు కనీస అవసరాలైన సిసి రోడ్లు, పిల్లలకు గార్డెన్, విద్యుత్ సదుపా యాలు, మంచినీటికి అదనపు వాటర్ ట్యాంకు, దేవాలయం, కమ్యూనిటీ హాల్ లు నిర్మించి ఇవ్వక పోవడం గమనార్హం. కామారెడ్డి పట్టణానికి దూరంగా ఎస్‌పిఆర్ పాఠశాల వద్ద మంచి కాలనీ ఏర్పాటు అవుతుందని అందులో ఎక్కడెక్కడ నుంచో వచ్చి లక్షలు వెచ్చించి బిల్డర్లు నిర్మించిన ఇళ్ళు కొనుక్కుని ఉన్నామని, ఇక్కడ ఎస్పీఆర్ యాజమాన్యం కనీస సౌకర్యాలు ఇప్పటికీ కల్పించట్లేదని ఇంకా ఎన్ని సంవత్సరాలు ఎదురుచూడాలని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా బస్టాండ్‌లో ఆటో ఎక్కి స్వప్నలోక్ కాలనీకి వెళ్దామంటే అది ఎక్కడ ఉందని ఆటోవాలాలు అడుగుతున్నారని, ఎస్పిఆర్ స్కూల్ అని చెప్పి రావాల్సి వస్తుందని కనీసం ఇప్పటికైనా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


బోర్డు లేకుండా, కనీస సౌకర్యాలు లేకుండా ఉన్న వెంచర్

అదేవిధంగా ఈ కామ్ ఎక్స్ ప్రెస్ ద్వారా ఏదైనా పార్సెల్ కాలనీకి వస్తే వారు అడ్రస్ తెలియక కాలనీ మొత్తం తిరుగుతున్నారని, ఇక్కడ లైన్ టు లైన్ బోర్డ్‌లు కూడా లేవని ఎస్పోసార్లు వెంచర్ ఏర్పాటు చేసిన వారికి విన్నవించినా నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్పిఆర్ యాజమాన్యం స్వప్నలోక్ కాలనీవాసులకు కనీస అవసరాలు ఏర్పాటు చేయకపోతే దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే కాలనీవాసులంతా కలిసి పోరాటం చేస్తామని తెలిపారు.

వీడీసీలపై పోలీస్ ఉక్కుపాదం



- ఆగడాలపై ఎప్పటికప్పుడు చర్యలు
- ఇప్పటికే పలువురు రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-ఆర్మూర్

ఉమ్మడి జిల్లాలోని ముఖ్యంగా ఆర్మూర్ డివిజన్‌లో గత 40 సంవత్సరాల నుండి గ్రామాలలో వీడీసీల ఆగడాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. కాగా గత కొన్ని నెలల నుండి వీరి ఆగడాలపై పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని 15 మంది వీడీసీ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం గమనార్హం. వీడీసీ పేరిట చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లోనూ

జిల్లాలోని బాల్కొండ ,,ఆర్మూర్ రెండు నియోజకవర్గాల్లోనూ గత కొన్ని ఏళ్ల నుండి ఎక్కడ లేని విధంగా పలు గ్రామ అభివద్ధి కమిటీలు (వీడీసీలు) తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నాయి. చివరకు గ్రామ అభివద్ధి కమిటీల ఆగడాలు కుటుంబాలను వెలివేసే వరకు వెళ్లాయి. కొన్ని కొన్ని గ్రామాలలో గ్రామాభివద్ధి కమిటీలతో పెట్టుకోవడం ఎందుకని ఇప్పటివరకు చూస్తూ ఊరుకున్న ప్రజలు సైతం విసిగి వేసారి పోలీసులను ఆశ్రయిస్తున్నారు.

కొన్ని పెద్ద గ్రామ అభివద్ధి కమిటీలు ఏళ్ల తరబడి ఆదిపత్యం కొనసాగిస్తూ కొన్ని కుటుంబాలను గ్రామాల నుంచి వెళ్లివేసినాయి. దానిపై గతంలో బాధితుల గోడును పట్టించుకున్న పాపాన పోలేదు. గత డిసెంబర్‌లో వేల్పూర్‌లో జరిగిన ఇరువర్గాల మధ్య భూవివాదం చిలికిచిలికి గాలివానగా మారి ఘర్షణకు దారి తీయడంతో పరిస్థితి చేయి దాటి పోయింది. ఈ నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు సైతం అక్కడకు చేరుకొని ఇరువర్గాలను శాంతింప చేయడానికి ప్రయత్నాలు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలంలోని షాపూర్ గ్రామంలో ఒక వర్గానికి చెందిన ఒకరిని గ్రామ అభివద్ధి కమిటీ గ్రామ బహిష్కరణ చేయడం... రాష్ట్రవ్యాప్తంగా వీడిసిలపై చర్చకు దారితీసింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా గ్రామ బహిష్కరణ చేసిన దానికి రుజువేంటని వీడీసీ సభ్యులు తప్పించుకున్నారు. కాగా పోలీసులు విచారణ జరిపి డిసెంబర్ 26వ తేదీ దానికి కారణమైన ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. వారిని మొబైల్ కోర్టుకు హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించింది.

కోకొల్లలుగా గ్రామ బహిష్కరణలు..

గ్రామాలలో గ్రామాభివద్ధి కమిటీలు తమ మాటే శాసనం తాము చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. గ్రామాలలో ఏ చిన్న తప్పు జరిగినా పంచాయతీలు చేసి జరిమానాలు విధిస్తుంటారు.జరిమానాలు సైతం వేల రూపాయల నుంచి లక్షల్లో వసూలు చేస్తూ గ్రామ అభివద్ధి కమిటీలు జల్సాలు చేస్తున్నాయి. కొన్ని గ్రామాలలో గ్రామ అభివద్ధి కమిటీలు జరిమానా రూపంలో వసూలు చేసిన డబ్బులతో వాణిజ్య సముదాయాలు నిర్మించారంటే ఎంత మొత్తంలో వసూలు చేశారో అర్థం చేసుకోవచ్చు. మరికొన్ని చోట్ల గ్రామ అభివద్ధి కమిటీల వేధింపులకు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ సంఘటనలు జరిగాయి. ఏ పంచాయితీ ఉన్న తమ వద్దకే రావాలని తమను కాదని పోలీస్ స్టేషన్ వెళ్లినా జరిమాన విధించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీడీసీల ఆగడాలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదులు అందడంతో గత కొన్ని రోజుల నుంచి ఇప్పటివరకు 42 మందిని రిమాండ్‌కు తరలించడం జరిగినట్టు పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. వీడీసీల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా రాజకీయ ఒత్తిళ్లతో సదరు పోలీస్ ఉన్నతాధికారిని బదిలీని బహుమతిగా ఇచ్చిన సంఘటనలు కూడా జరిగినవి. అయితే వీడీసీల చట్టవ్యతిరేక చర్యలపై ఉక్కు పాదం మోపేందుకు పోలీస్‌శాఖ కసరత్తు చేస్తుంది. ఇదివరకు ఉన్న కేసులను బయటకు తీసి వారిని జైలుకు పంపేందుకు కసరత్తులు చేస్తున్నారు.

వివరాలు గోప్యంగా ఉంచుతాం..

- జగదీష్ చందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఆర్మూర్.

వీడీసీల ఆధిపత్యాలపై ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రజలకు వేధింపులకు గురి చేసే వీడిసిలపై కఠిన చర్యలు తీసుకుంటాం. వీడీసీలు చట్ట వ్యతిరేక చర్యలకు ప్పాలడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

జాతీయ మాల మహానాడు నిజామాబాద్ రూరల్ అధ్యక్షులుగా జై గంగారం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జాతీయ మాలమహానాడు నిజామాబాద్ రూరల్ అధ్యక్షులుగా జై గంగారంను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నియమించారు. మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన జై గంగారం సంఘంలో క్రియాశీలకంగా పనిచేయడంతో రూరల్ అధ్యక్షులుగా నియమించినట్టు తెలిపారు. అంబేద్కర్, పూలే ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ నేతృత్వంలో పనిచేయనున్నట్టు వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నిజామాబాద్
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

విస్తృతంగా వాహనాలు తనిఖీ



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బాల్కొండ ఎస్సై కే గోపి ఆధ్వర్యంలో సోమవారం వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ.. సరైన వాహనాల పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది లింగన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో 11,750 దరఖాస్తులు

- ఎడపల్లి ఎంపీడీవో భూపాలకృష్ణ వెల్లడి

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే మండల వ్యాప్తంగా మొత్తం 11,750 దరఖాస్తులు వచ్చినట్టు ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు. ఇందులో 4,400 దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్టు వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు అన్నింటిని ఆన్లైన్ చేసిన అనంతరం సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన పేర్కొన్నారు.

17 వరకు ప్రజాపాలన ఆన్‌లైన్ ప్రక్రియ

- ఎంపీఓ యూసుఫ్ ఖాన్



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీవో

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రజాపాలన ఆన్లైన్ ప్రక్రియ 17 వరకు కొనసాగుతుందని ఎంపిఓ యూసఫ్ ఖాన్ సోమవారం తెలిపారు. జక్రాన్‌పల్లి మండలంలో గత నెల 28 నుంచి ఈ నెల 6వరకు కొనసాగిన ప్రజాపాలనకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియను మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో, మండల పరిషత్ కార్యాలయంలో, 20 మంది కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్టు ఎంపీఓ యూసుఫ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆన్లైన్ ప్రక్రియ ఎంట్రీని మండల ఎంపీఓ యూసఫ్ ఖాన్ పరిశీలించారు. ఈనెల 17 వరకు ఆన్లైన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

మానవతాసదన్ విద్యార్థులకు బ్లాంకెట్లు అందజేత



బ్లాంకెట్లు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని మానవతాసదన్‌లోని విద్యార్థులకు చలి కోసం బ్లాంకెట్లు, చద్దర్లను సోమవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవతాసదన్‌లో ఉండే విద్యార్థులకు ఎంత చేసినా తక్కువేనని, రాబోవు రోజుల్లో తమవంతుగా సహాయ సహకారాలు అందజేస్తామని, ఏం అవసరం ఉన్నా.. తెలపాలని సదన్ కేర్‌టేకర్ అందె రమేష్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరి నర్సింలు, భోగ అశోక్, మైసరి నారాయణ, పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ కట్ట అశోక్, హరి కిషన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మానవతాసదన్‌లో కెర్ టేకర్‌గా సేవలను అందజేస్తూ విద్యార్థుల ఆరోగ్యం కోసం కష్టపడుతున్న అందె రమేష్‌కు శాలువాతో సన్మానించి అభినందించారు.

డాటా ఎంట్రీ ముమ్మరం

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన ఆరు గ్యారెంటీల 'అభయ హస్తం' దరఖాస్తుల డాటా ఎంట్రీ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీవో దామోదర్ సోమవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆపరేటర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలను అందించారు. మండల వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు 6,807 అని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ నెల 17వరకు డాటా ఎంట్రి ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో భరత్ చంద్ర, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి సదస్సులో పాల్గొన్న నిత్య ఈఎన్‌టి డాక్టర్ సీఎస్ చైతన్య



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మహాలక్ష్మి కాలనీ బస్టాండ్ దగ్గర గల నిత్య ఈఎన్‌టి కేర్ హాస్పిటల్ వైద్యులు సిఎస్ చైతన్య జిల్లా నుంచి మంచి అనుభవజ్ఞులైన ఈఎన్‌టీ సర్జన్‌గా జాతీయ స్థాయిలో ఒక్క క్లిష్టమైన సర్జరీ గురించి ప్రసంగించి అభినందనలు పొందారు. ఈ సదస్సు బెంగళూరు పట్టణంలో జరిగింది. సైనస్‌కు సంబంధించిన ఆపరేషన్‌పై ప్రసంగించారు. ఈ సందర్భంగా సోమవారం వైద్యులు చైతన్య మాట్లాడుతూ.. అత్యాధునికమైన పరికరాల ద్వారా చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిర్ధారణ చేసి ఎండోస్కోపీ, మైక్రోస్కోపీల ద్వారా వినికిడి లోప నిర్ధారణ చేసి మిషన్లు అమర్చబడునని తెలిపారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి

- నకిలీ విత్తనాలపై నిఘాపెట్టాలి
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి వాజిద్ హుస్సేన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యాసంగిలో వేసిన పంటలకు ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంటల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా ఎల్లవేళలా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం మండలంలోని నడిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఎడిఎ, మండల వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల అమ్మకం దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. యాసంగి పంటల సాగుపై అధికారులు సిద్ధంగా ఉండి, ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. రైతుల అవసరాల దృష్ట్యా ఎరువులు, నకిలీ విత్తనాల సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో యాసంగి నమోదు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఎరువుల సరఫరా గురించి అడిగి తెలుసుకొని, ఎరువులను రైతుల అవసరాలను బట్టి, ప్రైవేట్, సహకార సంఘంలో ఎరువుల ఉంచాలని పేర్కొన్నారు. పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూ చించారు. కార్యక్రమంలో మండల వ్యవసా యశాఖ అధికారులు, ఏడిఏ ప్రదీప్‌కుమార్, రాంబాబు, ప్రవీణ్‌కుమార్‌తో పాటు అధికారులు, ఎరువుల విక్రయ దారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

అనుమానస్పదస్థితిలో..
యువకుడి మృతదేహం లభ్యం

- బండరాయితో బాది హత్యచేసినట్టు అనుమానం
- పరిశీలించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



యువకుడి మృతదేహం



నరేష్ (ఫైల్)

అనుమానస్పదస్థితిలో యువకుడి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. అయితే బండరాయితో బాది ఆ యువకుడిని హత్యచేసినట్టు కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్‌వాయి మండలంలోని వెంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన లావుడ్య నరేష్ (28) అనే వ్యక్తి తిర్మన్‌పల్లిలోని కార్వింగ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అయితే గత నెల 30న ఇంటి నుంచి వెళ్లిన నరేష్ తను పనిచేసే దుకాణానికి సైతం వెళ్లలేదు. 'నేను ఈ రోజు పనికి రావడం లేదు.' అని ఆ దుకాణ యజమానికి ఫోన్ చేసి చెప్పాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో మరుసటి రోజు మృతుని తల్లి నీలాబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం తిర్మన్‌పల్లి గ్రామ శివారులోని రైలు పట్టాల సమీపంలో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా.. గుర్తుతెలియని మృతదేహం ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నరేష్ మృతదేహంగా గుర్తించారు. ఎస్ఐ మహేష్ చేరుకుని సీఐ కృష్ణకు, ఎసిపికి సమా చారం అందజేశారు. వెంటనే డాగ్ స్క్వాడ్ బృందాలను రప్పించి పరిశీలించారు. అనం తరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ మృతికి గల కారణాలను అన్ని కోణాల్లో అన్వేషిస్తున్నారు. కాగా మృతుడికి ఇద్దరు కూతుర్లున్నారు. నరేష్ మృతిచెందడంతో వెంగళ్‌పాడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇదిలా ఉండగా.. నరేష్‌ది హత్యేనని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసును ఛేదించి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులు కోరుతున్నారు.

బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సమావేశం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అడ్వాన్సుడ్ బయో ఇన్‌ఫర్‌మెటిక్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోల్ ఆఫ్ బయోఇన్‌ఫర్‌మెటిక్స్ ఇన్ అండర్ స్టాండింగ్ బయోలాజికల్ ఫన్స్ ఆఫ్ సెల్ అనే అంశంపై ఒక్కరోజు వర్క్‌షాప్ అడ్వాన్సుడ్ బయో ఇన్ఫర్మేటిక్స్‌పై విశ్లేషించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (పిఎంఆర్‌ఎఫ్) ప్రైమ్ మినిస్టర్ రిసెర్చ్ ఫెల్లోషిప్ ముకులిక, శారద పీజీ విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్స్‌కు ప్రాక్టికల్ పేషన్స్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు డాక్టర్ మహేందర్ ఐలేని, డాక్టర్ కిరణ్మయి ఈ వర్క్‌షాప్‌కు హాజరైన రిసోర్స్‌పర్సన్స్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఓపెన్ స్కూల్ కాలేజ్ ప్రవేశాలకు 11 వరకు అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సంచాలకులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, హైదరాబాద్ 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశం పొందుటకు స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఈనెల 09 నుంచి 11 వరకు అవకాశం కల్పిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.వి దుర్గాప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ రుసుమును టి.ఎస్. ఆన్‌లైన్, ఎ.పి ఆన్‌లైన్, మీసేవ సెంటర్‌లలో చెల్లించవచ్చునని, ఏమైనా సందేహాలుంటే ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ తుల రవీందర్ సెల్ నెం:8008403518కు సంప్రదించాలని పేర్కొన్నారు.

పార్లమెంటరీ స్థాయి సమావేశంలో మండల నాయకులు

నవతెలంగాణ-మోపాల్

హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సమితి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి పార్లమెంటరీ సమావేశానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కమల నరేష్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కచ్చితంగా గెలుస్తాడని నిజామాబాద్ జిల్లాలో కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపిగా గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి, కంజర భూమయ్య, ముత్యంరెడ్డి, కన్నిరాం, సిద్ధార్థ, శ్రీనివాసరావు, ఉమాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డిటిఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2024 సంవత్సరానికి రూపొందించిన క్యాలెండర్, డైరీని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రాజన్న, యం.బాలయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, పర్యవేక్షణ అధికారుల పోస్టులను ప్రమోషన్ల ద్వారానే భర్తీ చేయాలని, ప్రతి పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రాందాస్, పి.దాసు, బాలరాజు, గంగారం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వాతావరణం ప్రతిబింబించేలా..
సంక్రాంతి సంబరాలు

- హరిదాసు వేషధారణలో సందడి చేసిన విద్యార్థులు





సంక్రాంతి వేడుకల్లో పాఠశాల యాజమాన్యం.. విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

పట్టణమైనా.. అచ్చం పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా పాఠశాలను తీర్చిదిద్దారు విద్యార్థులు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి ఎలా జరుపుకుంటారో తెలుపుతూ ముందస్తుగా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లోని ఇందూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సంక్రాంతి వేడుకల సంబరాలను ఇందూర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిశోర్ ఆధ్వర్యంలో విద్యార్థులు వైభవంగా నిర్వహించారు. పంట పొలాలు, ఎడ్లు, కోళ్లు, కోళ్లపందాలు, హరిదాసుల సందడి, పంటపొలాల్లోని మంచె పందిరి వేసి పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా పాఠశాలను తీర్చిదిద్దారు. అలాగే గ్రామాల్లో పండగ సందర్భంగా హరిదాసుల పాటల సందడి, బోగిపళ్లు, మహిళల రంగవల్లులు, మహిళల ఆట, పాటలు, గంగిరెద్దుల సందడితో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ నాగనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాతావరణాన్ని గుర్తు చేసేలా విద్యార్థులు ఏర్పాటు చేసిన సెట్టింగ్‌లు చూడముచ్చటగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు. అలాగే సంక్రాంతి పండగ కండ్లకు కట్టినట్లు ప్రదర్శించిన విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఇందూర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిశోర్, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ, బసవేశ్వరరావు, శ్రీనివాసరావు, న్యాయవాది నర్సింహరెడ్డి, ప్రిన్సిపాల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.





వేడుకల్లో భాగంగా వివిధ వేషాధారణల్లో చిన్నారులు

ఇంటర్ అధ్యాపక బృందం ప్రచారం



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పాఠశాలను సందర్శించి ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో ఉచిత ప్రవేశాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధన నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలోనే ప్రవేశం పొందవలెనని, ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని, 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులను ఉద్దేశించి సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గంగారాం, గంగాధర్, మహేందర్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

సైనిక సంక్షేమానికి విద్యార్థుల చేయూత అభినందనీయం

- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

నవతెలంగాణ-సిరికొండ

ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణలో సైనికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారి సంక్షేమం కోసం సత్యశోధక్ విద్యార్థులు విరాళాలు సేకరించి చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. సాయుధ దళాల సంక్షేమం కొరకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు తమవంతు సామాజిక బాధ్యతగా భావించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ద్వారా యాభైవేల రూపాయలు విరాళాలు సేకరించడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు రూ.50000 డిడిని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మాట్లాడుతూ దేశంకోసం సైనికులు తమ జీవితాలను త్యాగం చేస్తూ, కుటుంబాలకు దూరంగా దేశ సరిహద్దుల్లో ఉండి ప్రజలకు రక్షణగా ఉంటున్న త్రివిధ దళాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సహాయాన్ని అందించి శత్రువుల దాడిలో ప్రాణాలు కోల్పోయి అమరులైన, అంగ వైకల్యం పొందిన కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, నిజామాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేంద్రప్రసాద్, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, గంగామోహన్, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు డీడీని అందజేస్తున్న విద్యార్థులు

అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే చర్యలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని జక్రాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి నరేష్ సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో ఆదర్శ రజక సహకార సంఘం సభ్యులకు నిర్మాణ పనులు నిలిపివేయాలని నోటీసును అందజేసినట్టు ఆయన తెలిపారు.